www.prepp.in

Prepp
Your Personal Exams Guide



# TELUGU

## ( Compulsory )

| Time Allowed : Three Hours | Maximum Marks : 300 |
|---|---|

**QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS**

**Please read each of the following instructions carefully before attempting questions**

All the questions are to be attempted.

The number of marks carried by a question/part is indicated against it.

Answer must be written in TELUGU (Telugu script) unless otherwise directed in the question.

Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.

Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.

---

# తెలుగు

## ( తప్పనిసరి )

| సమయ పరిమితి : మూడు గంటలు | అత్యధిక మార్కులు : 300 |
|---|---|

ప్రశ్నపత్ర విశేష సూచనలు

ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి.

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు/విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు తెలుగులోనే (తెలుగు లిపిలోనే) రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటింపక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

**1.** ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి సుమారు ఆరువందల *(600)* పదాలలో వ్యాసరచన చేయండి : 100

*(a)* సంస్కృతి ప్రాధాన్యత

*(b)* చురుకైన (స్మార్ట్) నగరాలు – ఉదాసీన (అన్‌స్మార్ట్) పౌరులు

*(c)* న్యాయ క్రియాశీలతకూ – న్యాయాన్ని అధిగమించడానికీ మధ్య వైరుధ్యం

*(d)* పాఠశాల విద్యార్థుల్లో మన వారసత్వం పట్ల గౌరవాన్ని పెంపొందించడం

**2.** ఈ క్రింది ప్రస్తావికను శ్రద్ధగా చదివి, దిగువ ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను స్పష్టంగా రాయండి : 12×5=60

స్త్రీలు ఆకాశంలో సగం అనేది లోక వ్యవహారం. మనం పరిశీలించి చూస్తే, వాళ్ళు అంతకన్నా అధిక స్థానానికి అర్హులని తెలుస్తుంది. అయితే వాస్తవాన్ని గమనిస్తే ప్రతి దేశంలో, ప్రతి కాలంలో, ప్రతి సంస్కృతి మరియు సంప్రదాయంలో, ప్రతి ప్రాంతం, మతం, కులం, వర్ణం, వర్గం, జాతి, క్షేత్రంలో గతకాలం మొదలుకొని వర్తమాన సందర్భం వరకు అన్ని జీవన రంగాలలో పురుషులతో పోలిస్తే స్త్రీలు సర్వదా వెనక్కి నెట్టబడుతున్నారు. ఒక పద్ధతి ప్రకారం కూడు, గూడు, నీడ, పని, విద్య, ఆరోగ్య భద్రతల విషయంలో వారు వివక్షకు గురవుతున్నారు. అభివృద్ధిలో భాగస్వాములై నేతృత్వం వహించడానికి, ఆలోచించడానికి, స్వప్నించడానికి, తమ కలలను సాకారం చేసుకోవడానికి వారికి అవకాశాలు లేవు. సహస్రాబ్దాలుగా వారు ప్రపంచంలోని 'అతి పెద్ద అల్ప సంఖ్యాకులు'గా కొనసాగుతున్నారు.

పితృస్వామ్య సమాజం స్త్రీలను స్వంత వ్యక్తిత్వం గల మనుషులుగా పరిగణించదు. వాళ్ళు స్వయం సంపూర్ణులు గానూ, ఆత్మాభిమానం, స్వయం నిర్ణయాధికారం గలవారు గానూ భావించబడడం లేదు. న్యాయ, సామాజిక వ్యవస్థల్లో సమానమైన గౌరవం మరియు హక్కులు పొందడానికి వారికి అర్హత ఉంది. దీనికి భిన్నంగా వారు కేవలం పురుషుల అవసరాలు తీర్చే సాధనాలుగా వ్యవహరింప బడుతున్నారు. తమ సంతతిని పెంపొందించే పునరుత్పత్తి ప్రతీకలుగా, సంరక్షకులుగా, సేవకులుగా, శృంగార సాధనాలుగా, కుటుంబ సాధారణ సంపదకు వాహికలుగా చూడబడుతున్నారు. వారికి లభించిన సాంస్కృతిక ఆమోదం కేవలం ఒక పురుషుడి కూతురు, భార్య లేదా తల్లి రూపంలోనే కనబడుతున్నది. దీనికి అతీతంగా వారికి గుర్తింపు లేదు. ఇలా స్వయం గుర్తింపు లేనందువల్ల వారు తక్కువ స్థాయిలోనే కొనసాగుతున్నారు.

ఒంటరి స్త్రీలు ఈ వ్యవస్థకు దూరంగా నిలబడినట్లు కనబడతారు. వీరిలో సాంస్కృతికంగా ఆమోదితమైన వివాహ యోగ్యత ఉన్నప్పటికీ, సకాలంలో పెళ్ళి కానందున అవివాహితలుగా మిగిలిపోయినవారు కొందరున్నారు. వితంతువులు, విడాకులు పొందినవారు, విడిపోయినవారు ఒంటరి జీవితం గడుపుతున్నారు. పురుషుల 'రక్షణ మరియు భద్రత'ల వలయానికి దూరంగా ఉన్న స్త్రీలను సమాజం సమాదరించని దుస్థితి ఉన్నది. పురుషుల నుండి రక్షణను ఉద్దేశ్యపూర్వకంగానే తిరస్కరించిన స్త్రీ ఒకరైతే, ప్రమాద కారణం గానో, అనారోగ్యం మూలంగానో జీవన భాగస్వామిని కోల్పోయిన స్త్రీ మరొకరు కావచ్చు. కేవలం ఒంటరిగా జీవించడమే కాదు, పురుషుల దయాదాక్షిణ్యాల నీడ కూడా పడకుండా స్వీయ అస్తిత్వంతో ఒంటరిగా జీవిస్తున్న స్త్రీల పట్ల పురుషులు అధిక ద్వేషాన్ని ప్రకటిస్తుంటారు.

అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలలో మహిళలు 60 నుండి 80 శాతం, అంటే ప్రపంచ ఆహారంలో సగానికి పైగా ఆహారోత్పత్తికి బాధ్యత వహిస్తున్నారు. సాంస్కృతిక దృష్టితో చూస్తే, అనేక ఇళ్ళల్లో వాళ్ళు ఆహార ప్రదాతలు. ఇక భారతదేశ సామాజిక, సాంస్కృతిక వ్యవహారాలు కుటుంబంలో స్త్రీల తిండి తిప్పలను కూడా నిర్ణయిస్తాయి. స్త్రీలు పురుషుల కన్నా తక్కువ తినడమే కాదు, ఇంట్లో అందరి కన్నా చివరగా భుజించడం జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో సరిపడా ఆహార లభ్యత లేనప్పుడు, వాళ్ళు పస్తులుండవలసి వస్తుంది. కుటుంబ అంతర్గత అసమానతల వల్ల కొందరు పస్తులుంటే, సమృద్ధిగా ఆహారం అందుబాటులో ఉన్న ఇళ్ళల్లో కూడా

Prepp
Your Personal Exams Guide

స్త్రీలకు సరిపడా భోజనం పెట్టని పరిస్థితి ఉంది. స్వతంత్రంగా, ఏకాకిగా ప్రపంచంలో తమ యుద్ధం తాము చేస్తున్న ఒంటరి స్త్రీలు మరింత అదనపు వివక్షకు గురి కావడమే కాక, వారు ఆహారం మరియు జీవనోపాధి విషయంలోనూ సామాజిక కట్టుబాట్లను ఎదుర్కొంటున్నారు.

పురుషులు, బాలల సంఖ్య కంటే స్త్రీలు, బాలికల సంఖ్య తక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం కూడా ఒకటి. గత శతాబ్దకాలంగా దేశ జనాభాలో వీరి భాగస్వామ్యం క్రమక్రమంగా తగ్గుతూ వస్తున్నది. 2001 నాటి జనాభా లెక్కల ప్రకారం చూస్తే ప్రతి వెయ్యి (1000) మంది పురుషులకు సమాంతరంగా కేవలం 933 స్త్రీలు ఉన్నారు. పురుషులతోపాటు స్త్రీలకు కూడా సమాన అవకాశాలు, ఆరోగ్య భద్రత, పౌష్టికాహారం కల్పించగలిగితే, స్త్రీ పురుషుల సంఖ్య సమానమయ్యే అవకాశం ఉంది. దీనికి భిన్నంగా 2001లో గమనిస్తే, పురుషులు మరియు బాలుర కన్నా మూడు కోట్ల యాభై లక్షల మంది తక్కువగా స్త్రీలు మరియు బాలికలున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సంఖ్య వెయ్యి మందికి 940కి చేరి, స్వల్పమైన వృద్ధి కనబడుతుంది. ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇటీవలి కాలంలో ఈ లింగ వ్యత్యాసం మరింత పెరిగింది. నవజాత శిశువులు మొదలుకొని ఆరేళ్ళ ప్రాయం వరకు గమనిస్తే, 2001లో వెయ్యికి 927 కాగా, 2011లో మరీ ఘోరంగా వెయ్యికి 914కి పడిపోయింది. ఈ అంకెలను గమనిస్తే నిస్సందేహంగా స్త్రీల సంఖ్యలో తగ్గుదల అర్థమవుతుంది. సామాజిక, సాంస్కృతిక హేతువులొకవైపు, పెరుగుతున్న సాంకేతిక విజ్ఞానం మరోవైపుగా మహిళల పట్ల వివక్షను మరింత పెంచుతున్నాయి. ఈ వివక్ష, నిర్లక్ష్యం, వ్యతిరేకతల మూలంగా కోట్లాది మంది స్త్రీలు, ముఖ్యంగా పుట్టక ముందే 'తప్పిపోయిన' బాలికలు, స్త్రీల జీవన అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. మరీ ముఖ్యంగా మన భారతీయ సమాజం లక్షలాది మంది మహిళలను, బాలికలను పొట్టన బెట్టుకుంటున్నది.

ప్రశ్నలు:

*(a)* జనాభా లెక్కలు బాలికలు మరియు స్త్రీల విషయంలో ఎలాంటి సందేశాన్నిస్తున్నాయి?

*(b)* ఆహారం మరియు మహిళల అసమానతల విషయంలో కనబడుతున్న వైరుధ్యం ఏమిటి?

*(c)* 'ఆకాశంలో సగం' అని వ్యాసకర్త వాదించడంలో ఉద్దేశం ఏమిటి?

*(d)* పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీలు "కేవలం సాధనాలు"గా ఎలా మారారు?

*(e)* వ్యాసకర్త అభిప్రాయం ప్రకారం ఒంటరి స్త్రీలు ఎక్కువగా సమాజం చేత ఎలా అవమానింప బడుతున్నారు?

**3.** ఈ క్రింది ప్రస్తావికను మూడవ వంతు పరిమాణానికి కుదించండి. శీర్షిక పెట్టవద్దు. పేర్కొన్న పదాల సంఖ్య కంటే ఎక్కువ రాసినా, తక్కువ రాసినా మార్కులు పోతాయి. ఈ సంక్షిప్తీకరణ మీ సొంత పదాలతో రాయండి. 60

విధేయత కలిగి ఉండడాన్ని మనలో చాలామంది ప్రశంసిస్తారు. మన కుటుంబం పట్ల, స్నేహితుల పట్ల, దేశం పట్ల విధేయత కలిగి ఉండడాన్ని ఆమోదిస్తాం. నిజం చెప్పాలంటే, ఏ వ్యక్తులకు, సమూహాలకు మనం ఋణపడి కృతజ్ఞులమై ఉంటామో, వారి పట్ల విధేయతను కలిగి ఉంటాం. 'విధేయత' గురించి మాట్లాడుతున్నామంటే, ఎదుటివారు కష్టాల్లో లేదా ప్రమాదంలో ఉన్నప్పుడు, వారికి మనం సహాయం చేయడానికి సంసిద్ధులమై ఉన్నామన్న మాట. వారి బాగోగుల పట్ల నిరంతర ఆసక్తిని ప్రదర్శిస్తాం. సాధారణంగా ఒక వ్యక్తి అవిధేయత స్పష్టమవుతూనే ఉంటుంది. తన తల్లిదండ్రులు కష్టాల్లో ఉండి, బాధ పడుతుంటే పట్టించుకోకుండా ఉండడం, లేదా ఒక వ్యక్తి తన స్వంత దేశానికి వ్యతిరేకంగా యుద్ధం చేస్తున్న ఒక సైన్యంలో ఉండి, స్వదేశీయులనే విచక్షణారహితంగా చంపడం వంటివి అవిధేయత. ఇలాంటి వ్యక్తుల చర్యలను మన ఆమోదించం.

అయితే అనేక సందర్భాల్లో ఎవరు విధేయులో, ఎవరు అవిధేయులో నిర్ణయించడం కఠినతరమవుతుంది. ఒక తెలివైన పిల్లవాడు అతని చదువు మానేసి, కుటుంబానికి ఆర్థికంగా సహాయపడడానికి పనిలో చేరమని కోరుతున్న తల్లిదండ్రుల ఆదేశాన్ని

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

నిరాకరించవచ్చు. మరికొన్ని సంవత్సరాల పాటు చదువుకుని, స్థితిమంతుడై తన తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవచ్చని అతడు విశ్వసించవచ్చు. ఒకవేళ తానిప్పుడు చదువు మానేసి, తన నైపుణ్యాన్ని వ్యర్థం చేసుకోవడం వల్ల ఎవరికీ ఉపయోగం ఉండదని అతడు భావించి ఉండవచ్చు. దూరదృష్టి లేనివారు ఆ బాలుడు లేదా బాలిక నిర్ణయాన్ని ఖండించవచ్చు. కానీ అనేక పర్యాయాలు ఇలాంటి పిల్లలు, ఒకవేళ వారు చైతన్యశీలురై, తెలివైనవారైతే వీరిని విమర్శించడానికి బదులుగా ప్రోత్సాహం పొందడానికి అర్హులు. మరోవైపు ఇలాంటి సందర్భాల్లో ఒకవేళ ఆ బాలుడి తల్లిదండ్రులు దుర్భర దారిద్ర్యంలో ఉంటే, వారి మాటను తిరస్కరించి పనికి వెళ్లడానికి నిరాకరిస్తే, అది అతని అవిధేయత అవుతుంది. ఒకవేళ అలా నిరాకరించి, తన జీవితంలో విజయాన్ని సాధించినప్పటికీ, అతడు తన బాల్యం నాటి అవిధేయత పట్ల పశ్చాత్తాప పడవచ్చును.

కొన్ని సందర్భాల్లో మరింత జటిల సమస్య ఉంటుంది. ఇది ఒక మనిషి యొక్క సంబంధాలు అతని ప్రభుత్వం లేదా దేశానికి సంబంధించి ఉండవచ్చు. దేశాన్ని ప్రేమించే ఒక బృందం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం, బహుశా ఆయుధాలు చేతబట్టి ఎదురు తిరగడం, తద్వారా దేశ సౌభాగ్యం కోసం ప్రభుత్వాన్ని కూలదీయడానికి పూనుకోవచ్చు. వెంటనే వాళ్లను 'తిరుగుబాటుదార్లు' లేదా 'విద్రోహులు' అని ప్రభుత్వం ప్రకటించవచ్చు. వీటిలో మొదటి పదం నిక్కంగా నిజమైనప్పటికీ, రెండవ పదం నిజం కాకపోవచ్చు. వారు ప్రభుత్వం కన్నా తాము తోటి దేశ ప్రజల ప్రయోజనాల పట్ల ఎక్కువ విధేయత కలిగి ఉన్నట్లు అభిప్రాయ పడవచ్చు. దురదృష్టవశాత్తు తరుచూ దీన్ని తెలుసుకోవడం కష్టమవుతుంది. ఆ తిరుగుబాటుదార్లు దేశం పట్ల విధేయతతో ప్రేరితులయినారో, లేదా స్వార్థ ప్రయోజనాలతో ప్రేరణ పొందారో అన్నది ఫలితాన్ని బట్టి అంచనా వేయవలసి ఉంటుంది. విప్లవకారులు విజేయులై కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఒకవేళ చేయగలిగితే, యావత్తు దేశ ప్రజల, రాజకీయ ప్రత్యర్థుల కనీస హక్కులు కాపాడబడతాయని వారు మాట ఇవ్వగలరా? వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛగా తమ భావాలను ప్రకటించుకునే భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజల మద్దతును కూడగట్టుకునే అవకాశం ఇవ్వబడుతుందా? లేదా?? తమ అధికారాన్ని రాజకీయ ప్రత్యర్థులను నిర్మూలించడానికి ఉపయోగించుకుంటారా? ఒకవేళ ప్రజల వాక్స్వాతంత్ర్యం, వ్యక్తీకరణ స్వేచ్ఛలను పరిరక్షించగలిగితే, కేవలం తమ సమూహ ప్రయోజనాలకు కాకుండా దేశ ప్రయోజనాలకు పూనుకుంటే, వారు నిజంగానే దేశం పట్ల విధేయత గలవారవుతారు. దీనికి భిన్నంగా వ్యవహరిస్తే వారు దేశం పట్ల, వారు పడగొట్టిన ప్రభుత్వం పట్ల అవిధేయులవుతారు. అప్పటికి గాని మనకు చాలా ఆలస్యంగా జ్ఞానోదయమయినట్లు తెలిసిరాదు.

**4.** ఈ క్రింది తెలుగు ప్రస్తావనను ఆంగ్లంలోనికి అనువదించండి : 20

ఒక సంపన్నుడు తన ఓడలో సముద్రయానం చేస్తుండగా తుఫాను వచ్చింది. ఓడలో ఎన్నడూ సముద్రాన్ని చూచి యెరుగని ఒక బానిస భయభ్రాంతుడై, గట్టిగా అరుస్తూ ఏడవడం మొదలుపెట్టాడు. ఇది ఇలాగే కొంతసేపు కొనసాగి, ఎవరూ అతన్ని ఊరుకోబెట్టలేకపోయారు. 'ఈ నీచమైన పిరికివాడ్ని నిశ్శబ్దుడ్ని చేయగలవారెవరైనా ఉన్నారా?' అని కోపోద్రిక్తుడైన సంపన్నుడు అడిగాడు.

ప్రయాణీకుడిగా ఉన్న ఒక తాత్త్వికుడు ఇలా అన్నాడు: 'ఈ మనిషిని నిశ్శబ్దుడ్ని చేయగలనని నేను ఆలోచిస్తున్నాను సార్, ఒకవేళ ఇతనితో ఎలా వ్యవహరించాలో నాకు పూర్తి అనుమతి ఇచ్చినట్లయితే.' 'ముందుకు సాగండి' అన్నాడు సంపన్నుడు, 'మీకు నా అనుమతి ఉన్నది' అంటూ.

ఆ తాత్త్వికుడు కొందరు నావికులను పిలిచి, ఈ బానిసను సముద్రంలోకి విసిరి వేయండని ఆజ్ఞాపించాడు. వాళ్ళు అలాగే చేశారు. తీవ్రమైన నిరాశతో భయకంపితుడైన ఆ పేదవాడు గట్టిగా తన కాళ్ళూ, చేతులూ ఆడించసాగాడు. అయితే కొన్ని క్షణాల్లోనే అతడ్ని తిరిగి నావలోకి చేర్చవలసిందిగా తాత్త్వికుడు ఆదేశించాడు. తిరిగి వచ్చిన వెంటనే అలసట మరియు భయంతో నిండిన బానిస

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

పూర్తిగా నిశ్శబ్దముయి పోయాడు. అతడిలో వచ్చిన ఈ ఆకస్మిక మార్పుపై నంపన్నుడు చకితుడై, తాత్త్వికుడిని వివరణ అడిగాడు. 'మనం ఉన్న స్థితిలో ఎంత బాగున్నామో అనేది ఎప్పుడూ అర్థం చేసుకోలేము; ఎప్పుడైతే అంతకన్నా దుస్థితిలోకి పడిపోతామో అప్పటికి గాని, తెలిసిరాదు' అని ఆ తాత్త్వికుడన్నాడు.

**5.** ఈ క్రింది ఆంగ్ల ప్రస్తావికను తెలుగు భాషలోనికి అనువదించండి : 20

Man has always been fascinated by dreams. He has always tried to find explanations for his dreams. Perhaps dreams tell us about the future or the past, perhaps they tell us about our deepest fears and hopes. I don't know. Today, I want to give you a completely different explanation. But before I do so, I must give you one or two facts about dreams. First of all, everybody dreams. You often hear people say, 'I never dream', when they mean, 'I can never remember my dreams'. When we dream, our eyes move rapidly in our sleep as if we were watching a moving picture, following it with our eyes. This movement is called REM, that is Rapid Eye Movement. REM sleep is the sleep that matters. Experiments have proved that if we wake people throughout the night during REM, they will feel exhausted the next day. But they won't feel tired at all if we take them at times when they are not dreaming. So the lesson is clear : it is dreaming that really refreshes us, not just sleep. We always dream more if we have had to do without sleep for any length of time.

If that is the case, how can we explain it? I think the best parallel I can draw is with computers. After all, a computer is a very primitive sort of brain. To make a computer work, we give it a programme. When it is working, we can say it is 'awake'. If ever we want to change the programme, that is to change the information we put into the computer, what do we do? Well, we have to stop the computer and put in a new programme or change the old programme.

**6.** *(a)* ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాలలో ప్రయోగించండి : 2×5=10

*(i)* అర్ధాంగ లక్ష్మి

*(ii)* కత్తిమీద సాము

*(iii)* చమత్కారం

*(iv)* విభూతి వీద్యము

*(v)* ధృతరాష్ట్ర కౌగిలి

*(b)* ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి : 2×5=10

*(i)* అనలం

*(ii)* మిన్ను

*(iii)* ఆస్యం

*(iv)* తమస్సు

*(v)* రాత్రి

www.prepp.in

Prepp
Your Personal Exams Guide

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థక పదాలను వ్రాయండి : 2×5=10

(i) స్నేహం

(ii) నిర్మాణం

(iii) ఉదయం

(iv) అమావాస్య

(v) వినోదం

(d) ఈ క్రింది పదాలలోని తప్పులను సవరించండి : 2×5=10

(i) జాంభవంతుడు

(ii) స్వబాపం

(iii) బ్రుహస్పతి

(iv) చైతణ్యం

(v) స్వాసంత్రం

★ ★ ★